TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను.
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9440555990

సంపుటి : 01 సంచిక : 303 | గురువారం, జూలై 10 ,2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

## కల్తీ కల్లు ఘటన.. రాష్ట్ర ప్రభుత్వం నిజాలు దాచాలని చూస్తోంది



హైదరాబాద్: కూకట్‌పల్లిలో కల్తీ కల్లు తాగి మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి పరిహారం ఇవ్వాలని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిజాలు దాచాలని చూస్తోందని ఆరోపించారు. ఈ ఘటనలో ఇవాళ ఒకరు, నిన్న ఇద్దరు.. మొత్తం ముగ్గురు చనిపోయినట్లు సమాచారం ఉందని చెప్పారు. కల్తీ కల్లు ఎప్పటి నుంచి అమ్మారు? ఎంతమంది తాగారు? అనే పూర్తి సమాచారాన్ని ప్రభుత్వం సేకరించాలన్నారు. బాధితులు 20 మంది కంటే ఎక్కువ ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పుడిప్పుడే మరికొందరు ఆసుపత్రిలో చేరుతున్నారని వివరించారు.

## విచారణ పేరుతో రాజకీయ ప్రేరేపిత కుట్రలు



హైదరాబాద్: విచారణల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రేరేపిత కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. "ఎన్డీయే పాలిత బిహార్, గుజరాత్‌లో వంతెనలు కూలడం సర్వసాధారణం. అయినప్పటికీ అక్కడ విచారణలు, చర్యలుండవు. అదే మేడిగడ్డలో 2 పిల్లర్లు కుంగితే హడావిడి చేస్తారు. ఎన్డీఎస్‌ఏ వేగంగా విచారణ చేపడుతుంది. రాజకీయ ప్రేరేపిత నివేదికలు ఇస్తారు" అని హరీశ్‌రావు విమర్శించారు.



# కృష్ణా వాటాలో ద్రోహం చేసింది కేసీఆర్

- *34 శాతం చాలని మామాఅల్లుళ్లు సంతకాలు చేశారు ఆ మేమొచ్చాక 71 శాతం వాటా కావాలని కోరాం*
- బీఆర్ఎస్ చేసింది ఒకటి చెబుతున్నది మరొకటి
- మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి హాట్ కామెంట్స్
- ప్రజాభవన్లో 'కృష్ణా బేసిన్' ప్రభుత్వం పీపీటీ
- హాజరైన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు, ప్రజాప్రతినిధులు

బీఆర్ఎస్ హయాంలోనే రాయలసీమకు కృష్ణానీ టిని అక్రమంగా తరలించే ఏర్పాట్లు జరిగాయని, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు కేసీఆర్ సహకరించారని మంత్రి ఉత్తమకుమార్రెడ్డి ఆరోపించారు. బచావత్ ట్రైబ్యునల్ తర్వాత కేంద్ర జలవన రుల సంఘం ఆమోదం లేకుండా ఉమ్మడి ఏపీలో అనేక ప్రాజెక్టుల పనులు మొదలుపెట్టారని, వాటి న్నంటినీ బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేసి ఉంటే తెలంగాణకు కృష్ణాజలాల్లో పూర్తి న్యాయం జరిగే దని చెప్పారు. కృష్ణాజలాల మళ్లింపు, కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇవాళ హైదరాబాద్లోని ప్రజాభవన్లో మంత్రి ఉత్తమ్ ప్రజాప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్కుమార్ తో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు.ఆయన నిర్లక్షం వల్లే ఎడారిగా మూడు జిల్లాలు ఆల్మట్టి ప్రాజెక్టుపై ఉమ్మడి ఏపీ హయాంలో సుప్రీంకోర్టులో కేసు వేసిందని, దాంతో 1976లో చావత్ ట్రైబ్యునల్ 21,30 టీఎంసీలను మూడు రాష్ట్రాలకు కేటాయించిందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఉమ్మడి ఏపీకి 811, కర్ణాటకకు 734,మహారాష్ట్రకు 585 టీఎంసీలు కేటాయించిందని చెప్పారు. బచావత్ ట్రైబ్యునల్ స్థానంలో బ్రిజేశ్ ట్రిబ్యునల్ ఏర్పాటు అయిందని, ఈ ట్రిబ్యునల్ తీర్పు వచ్చే వరకు కేసీఆర్ కృష్ణాజలాల్లో ఏపీకి 66 శాతం, తెలంగాణకు 34 శాతం ఇవ్వాలనిచెప్పి తెలంగాణకు తీరని ద్రోహం చేశారని ధ్వజమె తారు. కృష్ణాజలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని కేసీఆర్ ఒప్పుకున్నారని, ఏపీకి 512 టీఎంసీలు ఇచ్చేందుకు లిఖితపూర్వకంగా అంగీక రించారని, ఈ మేరకు కేసీఆర్, హరీశ్ సంతకాలు చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ వాళ్లు చేసిందొ కటి.. ప్రచారం చేస్తున్నది మరొకటని, ప్రతిరోజూ గోబెల్స్ను మించి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కృష్ణానది పరివాహకం తెలంగాణ లోనే ఎక్కువగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కృష్ణాజలాల్లో తెలంగాణకు 71 శాతం వాటా కావాలని కోరామన్నారు. కేసీఆర్ నిర్లక్ష్యం వల్లే ఉమ్మడి మహబూబ్ నగర్, నల్లగొండ, ఖమ్మం పాలమూరు-రంగారెడ్డి, రాయలసీమ లిఫ్ట్ ఇరిగే షన్ స్కీమ్ను కేంద్రం ఒకేలా చూస్తోందన్నారు.

- స్పీకరు లేఖ రాసినా 'సభ'కు మేం రెడీ
- తెలంగాణ హక్కులను ఎవరికీ తాకట్టు పెట్టం
- దేవుడు ఎదురొచ్చినా పోరాడుతాం
- కేసీఆర్కు రేవంత్ ఆఫర్

కృష్ణానది జలాల విషయంలో వాస్త వాలను ప్రజలకు అందించడమే తమ ఉద్దే శమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నా రు. 'మీ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుంటాం.. మీ సూచనలు తెలంగా ణకు ప్రయోజనం చేకూరుతాయంటే తీ సుకుంటాం.. రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది.. ఎక్స్పర్ట్స్ ఒపీనియన్ కూడా సభ లో వినిపిద్దాం.. మీరు శాసనసభ సమావే శాలు పెట్టాలని ఎప్పుడు స్పీకర్కు లేఖ. రాసినా మేం సిద్ధం.. మీ ఆరోగ్యం సహక రించకపోతే.. తారీఖు చెప్పండి.. ఎర్రవల్లి ఫామస్కు నేను మంత్రుల బృందాన్ని పంపుతా.. మాక్ అసెంబ్లీ నిర్వహిస్తాం... కాదు కూడదంటే నేను కూడా ఎర్రవల్లి ఫామహౌస్లో చర్చకు సిద్ధం..' అని బీఆ ర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్కు రేవంత్రెడ్డి ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. హైద రాబాద్లోని ప్రజాభవన్లో కృష్ణా నది జలాలపై ప్రభుత్వం పవర్పాయింట్ ప్ర జంటేషన్ నిర్వహించిన అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎ[illegible] హయంలో, కాంగ్రెస్ హయాం లో జలాలపై తీసుకున్న నిర్ణయాలపై చర్చ పెడదామన్నారు. స[illegible] నాయకుడిగా నేతాను మాట ఇస్తున్నానని, ఎవ[illegible] గౌర వానికి భంగం కలగకుండా చూసుకునే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. తెలంగా ణ హక్కులను ఎవరికీ తాకట్టు పెట్టమని, చివరకు ఈ విషయంలో దేవుడు ఎదురొ చ్చినా నిటారుగా నిలబడి పోరాడుతా మని స్పష్టం చేశారు.

# ఫామ్ హౌస్‌లో చర్చలు సిద్ధం



## స్పీకరు లేఖ రాసినా 'సభ'కు మేం రెడీ

కృష్ణా జలాలపై ప్రజలకు

## అహంకారపూరిత నిర్ణయాల వల్లే అన్యాయం..

కేసీఆర్ అహంకారపూరిత నిర్ణయంతో కృష్ణా జలాల్లో రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని రేవంత్రెడ్డి విమర్శిం చారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల అంచనాలు భారీగా పెంచి కూడా పూర్తి చేయలేదని ఆరోపించారు. కృష్ణా నీటిని రాయసీమకు వదిలేసే హక్కు కేసీఆర్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఆయన్ను అడుగుదామంటే అసెంబ్లీలో అడుగు పెట్టడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణా ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. తెలంగాణకు మరణశాసనం రాసింది కేసీఆర్ అని.. మరణ శాసనం రాసే హక్కు ఆయనకు ఎవరిచ్చారని నిలదీశారు. కృష్ణా విషయంలో కేసీఆర్, ఆ పార్టీ చేసిన ద్రోహానికి 100 కొరడా దెబ్బలు కొట్టాలని రేవంత్ హాట్ కామెంట్స్ చేశారు.

## కేసీఆర్, జగన్ అనుబంధంతో తెలంగాణకు తీరని నష్టం



మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమన్నారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు.

ఆ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంత రైతులకు మరణ శాసనం

"బేసిన్లు లేవు.. భేషజాలు లేవని కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించుకోవచ్చన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. నగరంలో ఏపీ ప్రజలు 20 శాతం వరకూ ఉన్నారు. హైదరాబాద్‌కు ఉమ్మడి జలాల నుంచి తాగునీరిచ్చేలా కేసీఆర్ చర్చించాల్సింది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేది. తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేది.

# క్రిస్టియన్ మైనార్టీ శాఖ ద్వారా మంజూరైన కుట్టుమిషన్లను పంపిణీ

## - నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 09 :**
నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం క్రిస్టియన్ మైనార్టీ శాఖ ద్వారా మంజూరైన ఏడు కుట్టు మిషన్లను లబ్ధిదారులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం తెలంగాణ మహిళలను కోటి మందిని కోటీశ్వర్లు గా చేయడమే ప్రధాన ఉద్దేశమని అన్నారు.మహిళ సహాయక సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇప్పించి, సోలార్ ప్లాంట్లను ఇన్స్టాల్ చేసి విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రభుత్వంకే అద్దెకు ఇవ్వాలని చేశారు,దీని ద్వారా మహిళలకి ప్రభుత్వం అద్దే చెల్లిస్తుందని అన్నారు. మహిళలకు మంచి వ్యాపారమని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జక్రాన్ పల్లి తహసిల్దార్, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, జక్రాన్ పల్లి మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, క్రిస్టియన్ మైనార్టీ శాఖ అధికారులు, లబ్ధిదారు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో మొక్కలు నాటిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 09 :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఇందల్వాయి మండల కేంద్రంలో బుధవారం అటవీశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి కుటుంబం కనీసం ఆరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మనిషికి నీటిని అందించే చెట్లు, ఆక్సిజన్ లభించేందుకు కావలసిన మూలాలు అడవులే అని చెప్పారు. గ్లోబల్ వార్మింగ్ పెరుగుతున్న నేపథ్యంలో పచ్చదనం పెంచితే వర్షాలు సమయానికి కురుస్తాయని, భూమి వేడి తగ్గుతుందని తెలిపారు.మొక్కల నాటకాన్ని సమర్థవంతంగాకొనసాగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తుందన్నారు. జిల్లాలో 50 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో అడవీశాఖ కృషి చేస్తోందని తెలిపారు. వేప, గుల్‌మొహర్, సీతాఫలం, అల్లనేరేడు,చింత, కానుగ వంటి పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే మొక్కలతో పాటు,మామిడి, జామ, డ్రాగన్ ఫ్రూట్, నిమ్మ వంటి ఉద్యాన పంటల మొక్కలను కూడా



ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.
ప్రభుత్వ భూములు, చెరువుల కట్టలు, రైతుల పొలాలు, అవెన్యూ లైన్లలో మొక్కలు నాటేందుకు ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించామని, ప్రతి ఇంటికీ ఆరు మొక్కలు పంపిణీ చేయనున్నామని వివరించారు. అడవుల్లో పండ్ల మొక్కలు నాటితే కోతులు, ఇతర అడవి జంతువులు ఊర్లకు రాకుండా ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏం.సి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, జిల్లా అటవీశాఖ అధికారి భోగ నికిత, ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ సుధాకర్ రావు, ఆర్డిఓ రవి ప్రసాద్, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, పిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, ఇందల్వాయి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు



సంతోష్ రెడ్డి, మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, చిన్న బాలరాజు, గంగాధర్, మాజీ ఐసిడిఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, స్థానిక ప్రజాప్రతిని ధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## - ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్ష

**నిజామాబాద్ ప్రతినిధి (మనవెలుగు) జూలై 09**
ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ, లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, భూసేకరణ, భారీ వర్ష సూచనల నేపథ్యంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, భూభారతి తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వైద్యాధికారులు, హౌసింగ్ ఏ.ఈలు, ఐకేపీ ఏ.పీ.ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షిస్తూ, అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి కలెక్టర్ సూచనలు చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా విభజిస్తూ, సత్వరమే వాటిని ఆన్లైన్లో ఉప్లోడ్ చేయాలన్నారు.



ఆగస్టు 14 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. కాగా, భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చేసిన సూచనల దృష్ట్యా, అవసరమైన ప్రాంతాలలో ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇదివరకు అతివృష్టి సమయాలలో తీసుకున్న చర్యలను సమీక్షించుకుని, ప్రస్తుతం కూడా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. కొత్త రేషన్ కార్డులు, పేర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా, వెంటవెంటనే పరిశీలిస్తూ అర్హులకు మంజూరీలు తెలుపాలని సూచించారు. ఎలాంటి



విమర్శలకు తావులేకుండా నిబంధనకు అనుగుణంగా వ్యవహరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టేలా వారికి ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని, ఈ సందర్భంగా అక్రమాలకు తావులేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజోపయోగ పనుల కోసం భూసేకరణ జరిపిన స్థలాలను ఆయా నిర్మాణాల నిమిత్తం సంబంధిత శాఖలకు అప్పగిస్తూ, పనులకు శ్రీకారం చుట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.
వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 1.135 కిలో గ్రాములు ఎండు గంజాయి,ఒక బైక్ ను పట్టుకున్న ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్

## - ఎండు గంజాయి.. రెండు బైక్ లు స్వాధీనం

## - మహిళతో పాటు ఇద్దరిని అరెస్టు చేసిన అబ్కారీ శాఖ

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 09 :**
నిజామాబాద్ లోని రెండు ప్రాంతాలలో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ స్వప్న ఆధ్వర్యంలో బుధవారం



మోపాల్ మండలం ఎల్లమ్మ కుంట, నగరంలోని అర్సపల్లి ప్రాంతాలలో దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఎల్లమ్మ కుంట ప్రాంతంలో షేక్ నాజీయా బేగం, కే. మాదవ్ వద్ద 1.135 కిలో గ్రాములు ఎండు గంజాయి, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. అర్సపల్లికి చెందిన షేక్ పర్వాజ్ అనే వ్యక్తి వద్ద 300 గ్రాముల ఎండు గంజాయి, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. యువతకు మత్తు పదార్థాలకు అలవాటు చేసే విధంగా గంజాయి ఇతర మత్తు పదార్థాలను విక్రయించే వారిపట్ల కఠినంగావ్యవహరిస్తామని ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ స్వప్న తెలిపారు. తొలిసారి గంజాయి కేసులో మహిళను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ దాడులలో ఎస్ఐలు నర్సింహ చారీ, రాం కుమార్ లు, హెడ్ కానిస్టేబుళ్లు రాజన్న, సిహెచ్ నారాయణ రెడ్డి, కానిస్టేబుళ్లు బోజన్న, హమీద్, శివసాయి, విష్ణు, అవినాష్, మంజుల ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళు,రేషన్ కార్డులు,భూభారతి, అమలుపై ఎమ్మెల్యే,కలెక్టర్ సమీక్ష



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 09**
బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి బుధవారం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇళ్ళు,రేషన్ కార్డులు, భూభారతి అమలు తీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను నిశితంగా పరిశీలిస్తూ,త్వరితగతిన వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు.పేద కుటుంబాలకు సొంత ఇంటిని కల్పించేందుకు గాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పథకం అమలులో నిర్లక్ష్యానికి తావు లేకుండా వ్యవహరించాలన్నారు. లబ్దిదారులు అందరు ఇంటి నిర్మాణం చేపట్టేలా తోడ్పాటును అందిస్తూ ప్రోత్సహించాలని సూచించారు. ఆర్థిక స్థోమత లేని వారికి ఐకేపీ, మెప్మా ద్వారా రుణాలు



ఇప్పిస్తూ, ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చొరవ చూపాలన్నారు. ఇసుక రవాణాలో అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. అదేవిధంగా అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, కొత్తగా పేర్ల నమోదు, తొలగింపు కోసం వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ మంజూరు చేయాలని సూచించారు. మీసేవ కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అధికముగా వసూలు చేయకుండా చూడాలన్నారు. ఎవరైనా నిర్ణీత రుసుముకంటే ఎక్కువ డబ్బులు డిమాండ్ చేస్తే, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమీక్షలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విష్ణుమ్ జాబ్ హొటల్ మేనేజ్మెంట్ ను ప్రారంభించిన ఫోక్ డాన్సర్ జాన్ లిరి

## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరాల రత్నాకర్

## - హొటల్ మేనేజ్మెంట్ లో చేరిన వారు కెరీర్ పై దృష్టి పెట్టాలి

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 09 :**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం విష్ణుమ్ హొటల్ మేనేజ్మెంట్ కాలేజ్ ను



ప్రముఖ ఫోక్ డాన్సర్ జాన్ లిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరాల రత్నాకర్ లు ఘనంగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కాలేజ్ విద్యార్థులతో ఆమె ఫోక్ డాన్స్ చేసి అందరిని అలరించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హొటల్ మేనేజ్మెంట్ కోర్సుల్లో చేరే విద్యార్థులు మంచి భవిష్యత్తుతో ఉన్నత శిఖరాలకు చేరుకొని తమ తల్లిదండ్రులకు, హొటల్ మేనేజ్మెంట్ పేరు నిలబెట్టాలని ఆమె ఆకాంక్షించారు. వివిధ విద్య కోర్సులలో చేరి పై స్థాయికి వస్తున్నప్పటికీ కూడా హొటల్ మేనేజ్మెంట్ కోర్సును కూడా ఎంచుకొని విజయవంతంగా కోర్సును పూర్తి చేయాలని అలాగే విదేశాలలో హొటల్ మేనేజ్మెంట్ కోర్సులకు మంచి విలువ ఉందని, మంచి విద్యార్థులుగా పేరు తెచ్చుకోవాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరాల రత్నాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఇంటర్, డిగ్రీ ల తో పాటు హొటల్ మేనేజ్మెంట్ కాలేజ్ పిల్లలు చేరడానికి ఆసక్తి చూపడం కొత్త ఒరవడికి నాంది అని అన్నారు. ఈ హొటల్ మేనేజ్మెంట్ ఫౌండర్, చైర్మన్ ఈశ్వర్ గుప్తా, ఇంచార్జ సిహెచ్ శ్రీకాంత్ లకు హొటల్ మేనేజ్మెంట్ అనుభవం ఉందని అన్నారు. ఇందులో చదివిన వారికి నూటికి నూరు శాతం ఉద్యోగాలతో పాటు ప్లేస్మెంట్స్ ఇంటర్నిప్స్ వసతులు కల్పించడంతోపాటు, యూరప్, అబ్రాడ్, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తమకు చెప్పడం జరిగిందని ఆయన అన్నారు.

# జయప్రదమైన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 09 :**
తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు నుంచి ర్యాలీగా రాజీవ్ గాంధీ ఆడిటోరియంకు అక్కడి నుండి ధర్నా చౌక్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్




యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు



చెల్లించాలని, కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు చెల్లించాలని తదితర డిమాండ్ల సాధన కోసం దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు, అసోసియేషన్ లు జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని, ఈ సమ్మె విజయవంతమైందని, ఈ సమ్మెను చూసైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళుతెరవాలని కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోకపోతే రైతాంగ పోరాట స్ఫూర్తి తోటి, చికాగో కార్మిక పోరాట స్ఫూర్తి తోటి భవిష్యత్తులో పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని అన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో పనిచేస్తున్న కార్మికులందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో ఏఐటీయూసీ నాయకులు హైమది, స్వరూప, యూ భారతి,వెంకటేష్, సాయి కిరణ్, కవిత,రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సామాజిక రుగ్మతలపై అవగాహన కార్యక్రమం

**గొల్లపెల్లి(మన వెలుగు) జులై 09 :**
జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం కేంద్రంలో నిర్వహించిన రుగ్మతలపై అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య మాట్లాడుతూ డ్రగ్స్ లేని ఒత్తిడి లేని ఆత్మహత్యలు లేని సమాజ నిర్మాణం అధ్యాపకులు విద్యార్థుల ద్వారా జరుగుతుందని అన్నారు. కళాశాలలో స్టూడెంట్ కౌన్సిలర్ రాంప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆల్కహాల్ స్మోకింగ్ డ్రగ్స్ అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని



పేర్కొన్నారు. చుట్టుపక్కల ఎవరైనా వీటికి బానిసలైతే విద్యార్థులు వెంటనే 1908 కి ఫోన్ చేయాలని సూచించారు. వీటికి దూరంగా ఉండాలని మంచి అలవాట్లకు దగ్గర కావాలని మాట్లాడారు. విద్యార్థులు డ్రగ్స్ అలవాటయితే కాలేయం గుండె బ్రెయిన్ పనిచేయవని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రమేష్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజు ఎం తిరుపతి ఎం బాలరాజు జి శ్రీనివాస్ నాగల క్ష్మి నాగలక్ష్మి లక్ష్మణ్ సంతోష్ కుమార్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# చిన్నగూడూరు మండల నూతన ఎమ్మార్వో నియామకం లేక సామాన్య ప్రజలకు తీవ్రఇబ్బందులు

**- కుల,నివాస,ఫ్యామిలీ,కొత్త రేషన్ కార్డుల కై వరుస క్రమం**
**- ఆఫీసులో పదుల సంఖ్యలో పెండింగ్ లో దరఖాస్తులు**
**- నూతన ఎమ్మార్వో కోసం సామాన్య ప్రజల ఎదురు చూపులు**
**- జిల్లా కలెక్టర్ సారుస్పందించి త్వరగా నూతన ఎమ్మార్వో ను నియమించాలని సంబధిత ధరఖాస్తుదారుల వేడుకోలు**





**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 09 :**
మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల కేంద్రంలో నీ తహసీల్దార్ కార్యాలయంలో నూతన ఎమ్మార్వో నియామకం లేక సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పదుతున్నారు ఇదే మండల ఎమ్మార్వో గా విధులు నిర్వర్తించిన మహబూబ్ అలీ గత నెల జూన్ 30వ తేదీన పదవిరమణ చేశారు,అప్పటి నుండి ఇప్పటి వరకు నూతన ఎమ్మార్వో నియామకం జరగక పోవడంతో వివిధ పనుల దరఖాస్తుల చేసుకోవడానికి వచ్చిన సామాన్య ప్రజలకు ఎమ్మార్వో లేక పోవడంతో నిరాశ చెందుతున్నారు, కుల,నివాస,ఫ్యామిలీ నూతన రేషన్ కార్డులు,రేషన్ కార్డుల లో పేర్లు తొలగింపు,పేరును చేర్చుట లాంటి పనులు ఎమ్మార్వో డిజిటల్ సంతకంతో కూడిన పని కాబట్టి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అంతే కాక నూతన రేషన్ కార్డుల కై ఈ నెల 14తేదిన డిజిటల్ కార్డులు జారీ ప్రక్రియ ఉంటుదన్న నేపథ్యంలో ఇక నూతన రేషన్ కార్డుల జారీ చేసి సైటు ముగిస్తుందన్న ఆందోళనలో ఉన్నట్లు దరఖాస్తు దారులు వాపోతున్నారు, సంబధిత జిల్లా కలెక్టర్, స్పందించి నూతన ఎమ్మార్వో ను నియమించాలని సంబధిత మండల సామాన్య ప్రజలు,దరఖాస్తు దారులు వేడుకొంటున్నారు.

# కార్మిక చట్టాలను కాపాడుకోవాలి

**- సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె**
**- నర్సింహులపేట తహశీల్దార్ కు రమేష్ బాబుకు వినతి పత్రం**





**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 09 :**
ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక సంక్షేమ చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టే విధంగా సంస్కరణలు చేస్తుందని సిపిఎం జిల్లా నాయకులు గునిగంటి మోహన్ అన్నారు.బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా..మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ రమేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు కోడ్లుగా కుదించారని విమర్శించారు.కార్మికుల సంఘం పెట్టడం సమ్మెలు చేసే అవకాశం లేకుండా చేశారని సమ్మె చేస్తే సస్పెండ్ చేసి కేసులు పెట్టే విధంగా పొందుపరిచారని విమర్శించారు. యాజమాన్యాలకి అనుకూలంగా నాలుగు కోడ్లను తీసుకువచ్చారని ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారని దేశ సార్వభౌమత్యాన్ని తాకట్టు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అటు వ్యవసాయ రంగాన్ని ఇటు వ్యవసాయ అనుబంధం ఉపాధి హామీ రంగాన్ని దెబ్బతీసే విధంగా పార్లమెంటు నిర్ణయాలు చేస్తున్నారని ఆరోపించారు..కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అరాచక విధానాలకు వ్యతిరేకంగా పోరాడి కార్మిక చట్టాలను రక్షించుకోవాలని కార్మికులందరూ సంఘటితంగా పోరాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుల వివక్ష పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్,గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి హరి నాయక్,రైతు కూలీ సంఘం నాయకులు ఎనగండ్ల సోమిరెడ్డి,భవన నిర్మాణ కార్మికులు,అంగన్వాడి టీచర్ లు,ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

# జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె,గ్రామీణ నిరసన కార్యక్రమం

**- ఎస్కేమ్ జిల్లా కమిటీ కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ విజయవంతం**







**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 09**
నిజామాబాద్ జిల్లా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ నిరసన కార్యక్రమం జూలై 9న నిజామాబాద్ జిల్లాలో విజయవంతంగా జరిగింది.ఈ సందర్భంగా నిజామాబాద్ ఐటిఐ నుంచి బైక్ ర్యాలీ పెద్ద బజార్,కుమార్ గల్లి,గాంధీ చౌక్ లో నిర్వహించడం జరిగింది. గాంధీచౌక్ లో ముగింపు సందర్భంగా జిల్లా కన్వీనర్ కంజర భూమయ్య నేటి సార్వత్రిక సమ్మె ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కన్వీనర్.వి.ప్రభాకర్.జిల్లా కన్వీనర్.బి.గంగరెడ్డిలు మాట్లాడుతూ.ప్రపంచ వ్యాపితంగా 8 గంటల పని దినాలు సాధించడానికి అనేక పోరాటాలు జరిపి త్యాగాల ఫలితంగా ఎనిమిది గంటల పని దినాన్ని సాధించడం జరిగిందని.కార్మిక సంఘం నిర్మాణం చేసుకునే హక్కు అనేక హక్కుల్ని సాధించిన వాటిని మోడీ సర్కార్ అధికారంలోకి రాగానే ఒక కలంపోటుతో 12 గంటల పని దినాన్ని తిరిగి ప్రవేశ పెట్టడం. సాధించుకున్న చట్టాలను రద్దు చేయడం నాలుగుకోడ్లుగా పెట్టడం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ శక్తుల అనుకూల మోడీ గారుజువైందని అన్నారు.అంతేకాకుండా మిగిలిన వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకురావడంతో దేశవ్యాప్త గా జెండాలకు అతీతంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 13 మాసాలు పోరాటాల ఫలితం గా,750 మంది త్యాగాల ఫలితంగా మోడీ తలవగి రైతాంగాని క్షమాపణ చెప్పి చట్టాలను వాపస్ తీసుకుంటా నానిరాత పూర్వకంగాహామీ ఇచ్చి రైతాంగానికి మోసం చేశారని ఎద్దేవా చేశారు.వాటి స్థానంలో నూతన వ్యవసాయ మార్కెట్ విధానం తీసుకువచ్చి తిరిగి కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడమే అవుతుందని అన్నారు మోడీ రైతు,కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు సార్వత్రిక సమ్మె,గ్రామీణ నిరసన కార్యక్ర మాన్ని విజయవంతం చేసిన వారందరికీ ఉద్యమ అభినందనలు తెలియజేశారు. ముగింపుగా బి.దేవారం పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.గంగాధర్. సారా సురేష్. బొంబాయి గంగారాం.బాజన్నగారి బాబన్న. బి కిషన్.శివరాజ్. సాయిలు. తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే వారే నిజమైన గురువులు





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 09**
సప్త భజనలో భాగంగా వేల్పూర్ సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో ఏడవ రోజు బుధవారం ఉదయం ఐదుగురు పుణ్య దంపతులు గురుపాదుకా పూజా మహెూత్సవంలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు.అఖండ గురునామ సప్త భజన నిర్విరామంగా కొనసాగుతోంది. భక్తులను చైతన్యవంతుల్ని చేసి, జాగృతం చేయడం కొరకై క్రమం తప్పకుండా ఆధ్యాత్మిక ప్రసంగం స్వామీజీలు చేస్తున్నారు.బెంగళూరు గురూజీ శ్రీ రాఘవేంద్ర స్వామి మాట్లాడుతూ... గురువులు ఆదర్శ వ్యక్తులు. ఆధ్యాత్మిక గురువులు శిష్యులకు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని, మార్గదర్శ కత్వాన్ని అందిస్తారు. ఆధ్యాత్మిక అభివృద్ధికి జీవితంలో సరైన మార్గాన్ని ఎంచుకోవడానికి సహకరిస్తారు. గురువులు జ్ఞానాన్ని, వివేకాన్ని అందిస్తారు. హిందూ సంస్కృతిలో గురువుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. శిష్యులకు మార్గ నిర్దేశం చేసి,వారి జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి సహాయపడతారు. గురువులకు సమాజంలో అత్యున్నత స్థానం గలదు. గురువు శిష్యులకు జ్ఞానంతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ నేర్పుతారు. జీవిత విలువలు నేర్పుతూ సాహిత్య, నైతిక, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పంచుతారు. గురువు ఒక ఆధ్యాత్మిక మార్గదర్శి. నిజమైన గురువు జ్ఞాన రంగంలో నిష్ణాతుడై ఉండాలని, వేదాలను బాగా అధ్యయనం చేసినవారై, అసూయలేని వాడిగా యోగం తెలిసి ఉండి సరళమైన జీవితాన్ని గడిపేవారే గురువులు అని పేర్కొన్నారు. ఆత్మ జ్ఞానాన్ని పొందిన వారని ఉపనిషత్తు పేర్కొంది. ఆధ్యాత్మిక అన్వేషకులు గురువును అంగీకరించే ముందు పరీక్షించాలని చెప్పారు. అసమర్థులైన గురువులు సమాజంలో ఎందరో ఉన్నారని, నిజమైన గురువు అంటే గ్రంథాల స్ఫూర్తిని ఎరిగి స్వచ్ఛమైన స్వభావాన్ని కలిగి ఉండి పాపం నుండి విముక్తి కలిగిన వారై ఉండాలని, డబ్బు, పేరు ప్రఖ్యాతులు కోరకుండా నిస్వార్థంగా ఉండాలని స్వామి వివేకానంద చెప్పారని,తెలివైన వ్యక్తి పరమానందాన్ని కలిగించే గురువును ఎంచుకోవాలి అని శ్రీ రాఘవేంద్ర స్వామి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, సమన్వయకర్తలు కంకణాల రాజేశ్వర్, కొండ అశోక్ గౌడ్, వివిధ గ్రామాల నుండి విచ్చేసిన భజన కళాకారులు, సాయి సేవకులు, భక్తజనులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లిలో దేశవ్యాప్త కార్మిక సమ్మె

**మెట్ పల్లి (మన వెలుగు) జూలై 09 :**



కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్, అసోసియేషన్ జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ పిలుపుమేరకు మెట్పల్లిలో జూలై 9 దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన, భవన నిర్మాణ, అమాలి కార్మికులు పాల్గొని మున్సిపల్ కార్యాలయం నుండి వ్యవసాయ మార్కెట్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎండి ఉస్మాన్ ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుంది ఈ చర్యలు భారత రాజ్యాంగంలో విరుద్ధమైనవి కోడ్స్ అమలు జరుగుతే కార్మికుల సమిష్టి భేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుంది సమ్మె హక్కుకు పరిమితులు ఏర్పడతాయి ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారు కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుంది అని అన్నారు మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బర్ల లక్ష్మణ్ మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టీకరణ నిలిపివేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు అప్పటివరకు కనీస వేతనం 26,000 పెన్షన్ 9000 ఇవ్వాలన్నారు మధ్యాహ్న భోజన అధ్యక్షురాలు కూన సరస్వతి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వెయ్యి రూపాయలు ఉన్న వేతనాన్ని 3 వేలుకు పెంచి ఇచ్చిందన్నారు ఏ కార్మికుడైన రోజుకు 100 రూపాయల చొప్పున పనిచేసి బ్రతకగలతారా అన్నారు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో అధికారంలోకి వస్తే పదివేల రూపాయల వేతనం ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అన్నారు కానీ మాట తప్పారన్నారు వెంటనే ముఖ్యమంత్రి గారు పదివేల రూపాయల వేతనం అమలు చేసి పెండింగ్ బిల్లులను చెల్లించాలన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో అనేక కార్మిక సంఘాల కార్మికులు నాయకులు పాల్గొన్నారు

# కార్మిక చట్టాలను కాపాడుకోవాలి

**- ఏఐటియుసి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె**
**- ఇచ్చోడ మండల డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం**

**బోథ్ (మన వెలుగు) జులై 09 :**



ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక సంక్షేమ చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టే విధంగా సంస్కరణలు చేస్తుందని ఇచ్చోడ మండల కార్యదర్శి జిల్లా. సహాయ కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య అన్నారు.బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు కోడ్లుగా కుదించారని విమర్శించారు.కార్మికుల సంఘం పెట్టడం సమ్మెలు చేసే అవకాశం లేకుండా చేశారని సమ్మె చేస్తే సస్పెండ్ చేసి కేసులు పెట్టే విధంగా పొందుపరిచారని విమర్శించారు. యాజమాన్యాలకి అనుకూలంగా నాలుగు కోడ్లను తీసుకువచ్చారని ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారని దేశ సార్వభౌమత్యాన్ని తాకట్టు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అటు వ్యవసాయ రంగాన్ని ఇటు వ్యవసాయ అనుబంధం ఉపాధి హామీ రంగాన్ని దెబ్బతీసే విధంగా పార్లమెంటు నిర్ణయాలు చేస్తున్నారని ఆరోపించారు..కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అరాచక విధానాలకు వ్యతిరేకంగా పోరాడి కార్మిక చట్టాలను రక్షించుకోవాలని అన్నారు. కార్మికులందరూ సంఘటితంగా పోరాడాలని కోరారు.

కార్మిక సంఘాలు భవనిర్మాణ కార్మిక సంఘం పెయింటర్ సంఘం ఆశా వర్కర్స్ అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులు సివిల్ సప్లై కార్మికులు గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు ముఠా కార్మికులు ఆశా కార్మికులు అన్ని కార్మిక సంఘాలు రావడం జరిగింది భవనిర్మాణ కార్మిక సంఘం బోదాస రవి అధ్యక్షులు కార్యదర్శి వజ్జ రాజకుమార్ అధ్యక్షులు ఏఐటీయూసీ మండల అధ్యక్షులు మెడపట్ల వెంకటేష్ మిడపట్ల రాజేందర్ సివిల్ సప్లైసంఘం అధ్యక్షులు దుబ్బాక అశోక్ సిపిఐ ఇచ్చోడ మండల సహాయ కార్యదర్శి. కొత్తూరు సంజీవ్ మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం అధ్యక్షులు. పెయింటర్ సంఘం భగత్ అర్జున్. కార్యదర్శి. కార్మికులు పాల్గొనడం జరిగింది. ఇచ్చోడ. ఏఐటియుసి మండల సమితి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 09 :**



మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం పగిడిపల్లి గ్రామంలో అర్హులైన, దుండీ శ్రీలత, గంధసిరిపూలమ్మ, గుగులోతు ప్రమీల,లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బిక్కు నాయక్,కార్యదర్శి శ్రీకాంత్,చేతులమీదుగా అందజేశారు,ఈ సందర్భంగా బిక్కు నాయక్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణ,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు

## శంభూని గుడి ఆలయ కమిటి చైర్మెన్ గా పూసల మధు

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 09 :**



నిజామాబాద్ నగరంలోని స్వయం భూదేవాలయం శ్రీ శంభూలింగేశ్వర ఆలయకమిటీ చైర్మెన్ గా పూసల మధు అలియాస్ బింగిమధును నియమించగా డైరెక్టర్ లుగా గాజుల కిషోర్, గాండ్ల సంతోష్ కుమార్, కమల్ కిషోర్ దయామా, మామీడి శేఖర్, ఉప్పల రమేష్, గోపు రేఖ అలియాస్ ఎర్రం రేఖలను నియమించారు.

# పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మికవర్గాన్ని బలిచ్చే 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి

## - 2025 జూలై 9 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చెసిన కార్మికులకు అభినందనలు

**జగిత్యాల రూలర్ (మన వెలుగు) జులై 09 :** కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మికవర్గాన్ని బలిచ్చేందుకు తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 జూలై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జగిత్యాల జిల్లా లోని కార్మిక, ఉద్యోగవర్గం పాల్గొని జయప్రదం చెసిన కార్మికులు. ఈరోజు సమ్మె సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో కోత్త బస్టాండ్ వద్ద ఉన్న టౌన్ హాల్ నుండి తహసీల్దార్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు ఏఐటియుసి ఎం.డి.ముఖ్రం,సూతరి రాములు, సీఐటీయూ పుప్పాల శ్రీకాంత్, ఇందూరి సులోచన, కోమటి చంద్రశేఖర్ సేమ్ టు యు చింతా భుమేశ్వర్, ఐ ఎన్ టి యు సి మెయిజ్ బాయ్, ఏఐసీసీ టి యు ఖాజా మెయినుద్దిన్, ఏఐఎఫ్ టి యు లక్ష్మీ మాట్లాడుతూ లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా 2025 మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మికవర్గం సన్నద్ధమ వుతున్న సందర్భంలో పహల్గామ్లో ఉగ్రవాదుల దాడులు జరిగాయి. భారత్, పాకిస్తాన్ రెండు పొరుగు దేశాల మధ్య వైమానిక దాడులు వల్ల ఉద్రిక్తతలు పెరగడంతో మే 20న జరగాల్సిన సార్వత్రిక సమ్మెను 2025 జూలై 9కి వాయిదా వేయాల్సి వచ్చింది. కానీ బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఈ పరిస్థితుల్లో కూడా




అత్యంత దారుణంగా లేబర్ కోడ్ల అమలును ముందుకు తీసుకెళ్ళింది. దేశమంతటా పూర్తిస్థాయిలో లేబర్ కోడ్లు అమల్లోకి రాకముందే జమ్మూ-కాశ్మీర్లో 420 యూనియన్ల రిజిస్ట్రేషన్లను ఆ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా రద్దు చేసింది. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను అమలు చేస్తామని బాహాటంగా ప్రకటించి అమలుకు పూనుకున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల మంత్రివర్గ సమావేశంలో 8 గంటల పని దినాన్ని 10 గంటల పని దినంగా మార్చింది. రాత్రి షిఫ్టులో మహిళలు పనిచెయ్యాలని నిర్ణయించింది. దేశంలో అనేక రాష్ట్రాల్లో 4 లేబర్ కోడ్ల సాకుతో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ను కఠినతరం చేశారు. కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు బరితెగిస్తున్నారు. కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ (మధ్యవర్తిత్వ శాఖ) విభాగంగా మార్చడం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మిక హక్కులను నిర్వీర్యం చేయడం, కార్మిక చట్టాలను సరళతరం చేయడం, కార్మిక సంఘాలు లేని భారత దేశాన్ని పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులకు బహుమానంగా ఇవ్వడం కేంద్ర బిజెపి ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు.



కార్మికవర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకొన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను ముందుకు తెచ్చింది. పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ను చట్టబద్దం చేసి రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చింది. ఈ కోడ్ ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల, కార్మికుల సంఘటిత శక్తిని బలహీనపరుస్తున్నది. లేబర్ కోడ్ల ప్రకారం యాజమాన్యాలు సర్వీస్ కండీషన్స్ మార్చాలనుకుంటే ముందస్తు నోటీస్ ద్వారా తెలియజేయాల్సిన అవసరం లేదని భవిష్యత్తు లో జరిగే పోరాటాలకు కార్మికులకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మెకు మద్దతుగా సిపిఎంరాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లల బాలకృష్ణ, సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సూరెష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మల్యాల సూరెష్ మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎం.రజిత, స్వప్న, మరియమ్మ, పులి మల్లేశం,వి.వెంకటచారి,బోర్ర శేఖర్,లత, సునీల్, మహ్మద్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సాయి ఇశ్వారి, హనుమంతు, భూమేశ్వర్,పద్మశారదా,తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు పోరాటం ఆగదు

## - ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జులై 09 :** మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నేడు దేశవ్యాప్త కార్మికుల సమ్మె పిలుపులో భాగంగా జీడిమెట్ల ఇండస్ట్రియల్ కారిడార్ లో ఏఐటీయూసీ, సి ఐ టి యు, టి యు సి ఐ ల ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎండి యూసుఫ్ పాల్గొని నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలు కార్మికులకు, కర్షకులకు, నిరుద్యోగులకు వ్యతిరేకమని కార్మిక సంఘాలను లేకుండా చేయడానికి 44 కార్మిక చట్టాలను రద్దు చేసిన మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ప్రవేశపెట్టి కార్మికులను యాజమాన్యాలకు బానిసలుగా చేయాలని భావిస్తుందని నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా, ఖాళీగా ఉన్న 15 లక్షల ఉద్యోగాలను నోటిపై చేయకుండా, రైల్వే ఉక్కు రంగాలలో రిటైర్డ్ ఉద్యోగులను ఔట్సోర్సింగ్ పద్ధతిలో అతి తక్కువ వేతనాలకు నియమించుకోవడానికి అనుమతినిచ్చి కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తుందని విమర్శించారు. పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి నూతన పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టిందని దీని వ్యతిరేకిస్తూ దేశంలో ఉద్యోగ కార్మికులు నిర్వహించిన పోరాటాలను చల్లపరచడానికి ఏకీకృత పెన్షన్ విధానాన్ని తెచ్చిందని ఇది నూతన పెన్షన్




విధానం కంటే చెడ్డదని అన్నారు. జాతీయ కనీస వేతనం రోజుకు రూపాయలు 178గా నిర్ణయించి నెలకు 4,628 రూపాయలతో సగటు ప్రజలు జీవించవచ్చని చెప్పినటువంటి దుర్మార్గపు ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని వెంటనే నెలకు 26 వేల జీతం గా నిర్ణయించి పిఎఫ్ పెన్షన్ రూపాయలు తొమ్మిది వేలుగా ఏ పెన్షన్ పథకాలలో రాణి వారికి కనీస పెన్షన్ రూపాయలు 6000గా నిర్ణయించాలని నూతన పెన్షన్ ఏకీకృత పెన్షన్లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ను మోడీ ప్రభుత్వం జరపలేదని వెంటనే భారత కార్మికుల సమావేశాన్ని నిర్వహించి కార్మిక సమస్యలను చర్చించి కోట్లను అమలు చేయకుండా 12 గంటల పని దినాన్ని అమల్లోకి రాకుండా చూడాలని అన్నారు. నూతన కోడ్లు అమల్లోకి వస్తే కార్మికులకు 12 గంటల పని దినం అమల్లోకి వస్తుందని, కార్మికులు తమ కోరికలను యాజమాన్యాల ముందు పెట్టే పరిస్థితి ఉండదని, పోరాడి సాధించుకున్న చట్టాలను హక్కులను కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. వీటిని కాపాడుకోవాలంటే పోరాటం తప్ప గత్యంతరం లేని పరిస్థితి ఏర్పడిందని కావున నేడు జాతీయ వ్యాప్తంగా జరిగిన సమ్మెలో కోట్లాదిమంది కార్మికులు పాల్గొని జయప్రదం చేస్తున్నారని ఇది ఆరంభం మాత్రమే అని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే స్వామి, సీఐటీయూ మండల కార్యదర్శి కే లక్ష్మణ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించిన సమ్మెలో భాగంగా జీడిమెట్లలో కూడా అన్ని పరిశ్రమలలో పనిచేస్తున్నటువంటి కార్మికులు స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ సమ్మెను విజయవంతం చేసినందుకు కార్మికులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో కొన్ని పరిశ్రమల యాజమాన్యాలు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా, కార్మిక వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్నాయని అట్టి పరిశ్రమల యాజమాన్యాలు మొండివైఖరిని విడనాడి కార్మికుల కోసం పనిచేయాలని డిమాండ్ చేశారు సమ్మె సందర్భంగా కార్మికుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో టి యు సి ఐ నాయకులు ఈశ్వర్, ఏఐటీయూసీ నాయకులు నరసింహా రెడ్డి, సాయిలు,సదానందం, బక్కరి మల్లేష్,కే శ్రీనివాస్, సుంకిరెడ్డి, మహేందర్, బోనాల కనకయ్య, చంద్రకాంత్, భీమేష్, జార్జ్, సిఐటియు నాయకులు దేవదానం, శ్రీనివాస్, కరుణాకర్, ఆంజనేయులు, అంజయ్య, స్వాతి, లక్ష్మి, సలీం తోపాటు వేలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎడపల్లి తహశీల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 09 :** ఎడపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 833 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ దత్తాత్రేయ తెలుపగా, దరఖాస్తుదారులకు రసీదులు అందించారా అని కలెక్టర్ ఆరా తీశారు. వచ్చిన అర్జీలను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తూ ఆన్లైన్ లో వెంటదివెంట అప్లోడ్ చేయాలని ఆదేశించారు. కొత్తగా రేషన్ కార్డుల కోసం, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం వచ్చే దరఖాస్తులను కూడా వెంటవెంటనే పరిశీలిస్తూ, అర్హులైన వారికి మంజూరీలు తెలుపాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యాలయంలోని పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేసి అధికారులకు సూచనలు చేశారు.

# నారాయణ పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

## - నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి (టీజీవీపీ) తెలంగాణ విద్యార్థి పరిషత్ డిమాండ్

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 09** విద్యాశాఖ అధికారుల ఆదేశాలని లెక్క చేయని నారాయణ పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి పాఠశాలను సీజ్ చేయాలి (టీజీవీపీ)తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆవో కు వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ మీడియా తో మాట్లాడుతు...జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాలలో ఎటువంటి వ్యాపారాలు చేయొద్దని ఆదేశాలు ఇచ్చినప్పటికీ నారాయణ పాఠశాల ఇష్టారాజ్యంగా తల్లిదండ్రుల దగ్గర నుంచి బుక్స్, యూనిఫా మ్ ,బెల్ట్,సాక్స్,పేరిట ఒక్కో విద్యార్థి దగ్గర 21000 వసూలు చేయడం జరిగింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు తెలంగాణ విద్యార్థి పరిషత్. ఎంఈఓ తో వెళ్లి సందర్శించగా విద్యార్థులతో ఎంఈఓ మాట్లాడి 21000 అమ్ముతున్నట్లు 9వ తరగతి విద్యార్థులు చెప్పడంతో నిజాని నిర్ధారించుకొని,బుక్స్ యూనిఫాం,బెల్టు,సాక్స్, ఉన్నటువంటి స్టోర్రూమ్ ని ఎంఈఓ సీజీ చేయడం జరిగింది.కానీ నారాయణ పాఠశాల ఇష్టారాజ్యంగా సీజ్



చేసిన రూమ్ ని తెరిచి "వారియొక్క ఉపాధ్యాయులని సేల్స్ మాన్ గా ఉపయోగించుకొని విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేసి ఇంటికి డెలివరీ చేయడం జరిగింది అని మా దృష్టికి వచ్చింది , విద్యా శాఖ అధికారుల ఆదేశాలని గౌరవించకుండా విద్యా వ్యాపారం చేస్తునటునటువంటి నారాయణ పాఠశాల చర్యలు తీసుకోవాలి, మరియు విద్యార్థుల దెగ్గర నుంచి 21000 రూపాయల్ని తిరిగి విద్యార్థులకి డబ్బులు ఇప్పించి నయ్యం చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి వినయ్ ,కార్యకర్తలు ధర్మేందర్,మహేష్ ,సిద్దు , తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

## - రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**ములుగు ప్రతినిధి (మన వెలుగు) జూలై 09 :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇన్ఫోసిస్ సంస్థ చే ఏర్పాటు చేసిన కంప్యూటర్ల ల్యాబ్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా



కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధన దిశగా ముందుకు సాగాలని అన్నారు. తాను కూడా ప్రాథమిక, ఉన్నత విద్య జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ములుగు యందు చదువుకున్నానని ఆ రోజుల్లో ఎస్టీ హాస్టల్ యందు ఉండి, పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చేవారని చదువుపై ఉన్న ఆసక్తితో తాను పి హెచ్ డి పూర్తి చేశానని, ఉన్నత లక్ష్యాలను సాధించడానికి పేదరికం అడ్డు కాదని విద్యార్థులు గుర్తించాలని అన్నారు.

అత్యంత పేద కుటుంబం నుండి వచ్చిన తాను ఎన్నో ఆటంకాలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించానని రాజకీయ రంగంలో రాణిస్తున్నా నంటే తను అభ్యసించిన చదువు ఉన్నత విద్యా తనకు ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు.

చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత సహాయం చేయాలని ఉద్దేశంతో ఇన్ఫోసిస్ సంస్థ ద్వారా 10 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే సాంకేతిక విద్యను పెంపొందించుకొని ఉత్తమ లక్ష్యం దిశగా ముందుకు సాగాలని మంత్రి తెలిపారు. అనంతరం పాఠశాలలో ఆరు లక్షల నిధులతో మూడు టాయిలెట్ బ్లాకుల నిర్మాణ పనులను మంత్రి సీతక్క, కలెక్టర్ తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి చంద్రకళ, సెక్టోరల్ అధికారులు అర్షం రాజు, గ్యాదరి రమాదేవి, గుల్లపల్లి సాంబయ్య, డి ఎస్ ఓ జయదేవ్, మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ నగర్ కాలనీ పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 09 :** అమ్మ నగర్ కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ ని మున్సిపల్ ఆఫీసు లో ఇటీవల కలిసి తమ కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరిన విషయం తెలిసిందే. బుధవారం ఉదయం అమ్మ నగర్ కు నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ విచ్చేసి దాదాపు ఒక గంట సేపు కలియ తిరుగుతూ,



కాలనీ వాసుల సమస్యలను తెలుసుకున్నారు.కాలనీ లో గల రోడ్డు గుంతలను, రోడ్డు కు ఇరువైపులా డివైడర్ ల మధ్య లో పెరిగిన పిచ్చి మొక్కలను, ముళ్ల పొదలను, వెంకటేశ్వర ఆలయం దగ్గర నిర్మించిన బ్రిడ్జి ప్రక్కన మట్టి రోడ్డు బురదతో ఉండడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ బ్రిడ్జి కి బిటి లింక్ రోడ్డును త్వరలో పూర్తి చేస్తామని, రోడ్డు కు ఇరువైపుల, డివైడర్ ల మధ్య లో గల పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను వెంటనే తొలగింప చేసి వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటిస్తామన్నారు. వీధి లైట్ల ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కాలనీ లో గల కుక్కల బెడదను నివారిస్తామని, మూడున్నర ఎకరాలు గల పార్కు ను అభివృద్ధి చేస్తామని కాలనీ వాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ నగర్ సొసైటీ అధ్యక్షులు రెంజర్ల నరేష్, అమ్మ నగర్ గృహ వాసుల సంఘం అధ్యక్షులు యెండల కిషన్, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి కిషన్, ఉపాధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, కోశాధికారి మహేందర్,కాలనీ వాసులు న్యాలం రవి, దగ్గుల మధుసూదన్, పంచరెడ్డి ఎర్రన్న, ప్రవీణ్, ఈశ్వర్, వారాహి దేవాలయ కమిటీ చైర్మన్ మంచాల జ్ఞానేందర్, మాజీ కార్పోరేటర్ పంచరెడ్డి సూరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇంగ్లీష్ పై పట్టు సాధించాలి

## - రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క




**ములుగు ప్రతినిధి (మన వెలుగు) జూలై 09 :** ప్రైమరీ స్కూల్ నుంచే విద్యార్థులు ఇంగ్లీష్ పై పట్టు సాధించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు జిల్లా విద్యాశాఖ, దిశా ఫౌండేషన్, ఈఎల్ఎఫ్ ఇంగ్లీష్ సౌజన్యంతో రెండవ దశలో జిల్లాలోని 50 ప్రాథమిక పాఠశాలల్లో లర్న్ టు రీడ్ 90 రోజుల విద్యా కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి లాంచనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం, విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడడం, ఆంగ్ల నైపుణ్యాల సాధన కోసం ములుగు జిల్లాలో విద్యాశాఖ, దిశా ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఇంగ్లీష్ బోధన కోసం చేపట్టిన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాలని అన్నారు. దిశా స్వచ్ఛంద సంస్థ వారి సేవలను, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకొని విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి దశలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆశించిన ఫలితాలు సాధించినందున ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ
మరో 50 పాఠశాలల్లో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.
ఉపాధ్యాయులు సహకరించి దిశా ఫౌండేషన్ సహకారంతో భోధించి పిల్లలకు ఆంగ్ల బాష పై
పట్టు సాధించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ అర్షం రాజు, సెక్టోరల్ అధికారులు రమాదేవి, గుళ్ళపెల్లి సాంబయ్య, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఐశ్వర్య, మంజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి



**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జులై 09 :** సుందరయ్య పార్క్ నుంచి ఇంద్ర పార్క్ వరకు ర్యాలీలో పాల్గొన్న
బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఈరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులంతా కలిసి విజయవంతం చేశారు... ఈ కార్యక్రమంలో బిఆర్ టియు కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి మాట్లాడుతూ, సుందరయ్య పార్క్ నుంచి భారీ ఎత్తున అన్ని యూనియన్ నాయకులు కార్మికులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని ఇంద్ర పార్క్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు.. కార్మికులకు ఎలాంటి నష్టం జరిగిన సహించేది లేదని నిత్యం కార్మికులకు కావలసిన అన్ని వసతులు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం కార్మికులను మోసం చేయడానికి కొత్త కోడ్లను తీసుకొస్తుందని వెంటనే కేంద్రం స్పందించి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని లేనిపక్షంలో కార్మికుల మంత్ర కలిసి ఢిల్లీలో జంతర్మంతర్ దగ్గర ధర్నా చేపడతామని తెలిపారు...ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాలు, జీడిమెట్ల కస్టర్ కమిటీ, అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

**- కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**
**- సార్వత్రిక సమ్మె భారీ ర్యాలీ సభ నిర్వహించిన కార్మిక సంఘాలు**

**నిజామాబాద్ ప్రతినిధి (మనవెలుగు) జులై 09 :** కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధువారం కార్మిక సంఘాల జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం వద్ద సభ జరిపి, ధర్నా చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ సభకు ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్,టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ లు అధ్యక్షత వహించారు.ఈ సార్వత్రిక సమ్మెకు వక్తలుగా వచ్చిన ఏఐటీయూసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఓమయ్య, సిఐటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరు రాములు టీయుసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్ ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు జి.భూమయ్య లు మాట్లాడుతూ.బుధువారం సార్వత్రిక సమ్మెలో దేశవ్యాప్తంగా 40 కోట్ల మందికి పైగా కార్మికులు పాల్గొని జయప్రదం చేశారన్నారు. ఈ సమ్మె విజయం మోడీ ప్రభుత్వానికి గట్టి




హెచ్చరిక చేసిందన్నారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నదని ఆరోపించారు.అదానీ,అంబానీ, టాటాలకు ఏజెంట్ గా వ్యవహరిస్తున్నదని,కేంద్ర ప్రభుత్వ విధానాలన్నీ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేలాకొనసాగుతున్నాయన్రు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించి నిరుద్యోగం పెంచుతుందన్నారు.ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టి, ఓట్లు సీట్లు దండుకుంటున్నదన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ, ప్రజలను దోచుకుంటున్నదన్నారు. ప్రశ్నించిన వారిపై దేశద్రోహులని ముద్రవేస్తూ, ప్రజాస్వామ్యవాదులను నిర్బంధిస్తున్నదన్నారు.గత 70 ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వ విధానాలు గత ప్రభుత్వాల కంటే అత్యంత ప్రజా వ్యతిరేకంగా కొనసాగుతున్నాయన్నారు. అందులో భాగంగానే కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కార్మిక హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్ లను, పని గంటల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు 26వేలు, కనీస పెన్షన్ 9వేలు అమలు చేయాలన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికులకు ఉద్యోగ, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి, ఐక్య ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసిన కార్మికులకు విప్లవజేజేలు తెలియజేశారు. ఈ సమ్మెకు సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ద వెంకట్రాములు, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య లు సంఘీభావం తెలిపి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఎం.వెంకన్న,రాజేశ్వర్, కిషన్, కిరణ్, రవి, శివకుమార్, స్వర్ణ, రేణుక, రాములు, దేవేందర్, సంధ్యారాణి, కవిత, లక్ష్మణ్, శ్రీనివాస్, రమేష్, మోహన్, సుకన్య, వాణి, స్వరూప, అక్షయ్, పరశురాం, గోవర్ధన్, వసంత, సుకన్య, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో అందరూ భాగావ్వాములు కావాలి

**- ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి పిలుపు**
**- కలెక్టర్ తో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే**
**- జిల్లాలో లాంచనంగా వన మహోత్సవం ప్రారంభం**





నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 09 : పచ్చదనాన్ని పెంపొందిస్తూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకర పర్యవరణం అందించాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి బుధవారం బోధన్ పట్టణంలోని మధుమలంచ డిగ్రీ కళాశాల మైదానంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లాంచనంగా మొక్కలు నాటి జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 500 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, మొక్కలు నాటాల్సిన ఆవశ్యకత గురించి ఎవరికి వారు గుర్తిస్తూ, విధిగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కల వల్ల పర్యావరణ సమతుల్యం కాపాడబడడంతో పాటు పచ్చదనం పెరిగి సకాలంలో వర్షాలు కురుస్తాయని, జీవ కోటికి స్వచ్ఛమైన ప్రాణ వాయువు లభిస్తుందని గుర్తు చేశారు. ఇది మనకే కాకుండా మన భవిష్యత్ తరాలకు కూడా ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మొక్కల పెంపకానికి ప్రాధాన్యతను ఇస్తూ పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగానే కాకుండా, మన అవసరాల రీత్యా కూడా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటి పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తూ, సన్న బియ్యం పంపిణీ చేస్తోందని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తోందని గుర్తు చేశారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, తమ పిల్లలను అన్ని వసతులతో కూడిన ప్రభుత్వ బడులలలో చదివించాలని ఎమ్మెల్యే హితవు పలికారు. మహిళల సంక్షేమం, సాధికారత కోసం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నామని తెలిపారు.

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో వన మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. పక్షం రోజులలోనే పూర్తి స్థాయిలో మొక్కలు నాటి సంపూర్ణ లక్ష్యం సాధించేలా ముందస్తుగానే ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేశామని అన్నారు. గత సంవత్సరం వన మహోత్సవం సందర్భంగా 43 లక్షల మొక్కలు నాటగా, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. వివిధ కారణాల వల్ల చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటుతున్నామని తెలిపారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 51.11 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, ఈ లక్ష్య సాధన కోసం ముందుగానే నర్సారీలలో మొక్కలను సిద్ధం చేసి, అనువైన ప్రదేశాలలో గుంతలు తవ్వి మొక్కలు నాటేందుకు అధికారులు, సిబ్బంది అందరినీ సన్నద్ధం చేశామని కలెక్టర్ వివరించారు. గత ఏడాది వన మహోత్సవం అమలులో జరిగిన లోటుపాట్లను గుర్తిస్తూ, ఈసారి అవి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బ్రతికేలా, పకడ్బందీగా సంరక్షణ చర్యలు చేపడుతున్నామని, దీని వల్ల ఉపాధి హామీ కూలీలకు ఎక్కువ పని దినాలు లభించడంతో పాటు గ్రామ పంచాయతీలకు కూడా ఆదాయ వనరులు సమకూరుతాయని కలెక్టర్ అన్నారు. అన్ని వర్గాల వారిని వన మహోత్సవంలో భాగస్వాములు చేస్తూ, జిల్లాలో సంపూర్ణ లక్ష్యాన్ని సాధిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీఆర్డీఓ సాయాగౌడ్, సివిల్ సప్లై డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, అధికారులు, స్థానికులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కేటీఆర్ తో చర్చకు భయపడి సీఎం పరార్

**- మాట మార్చడం, ప్రజలను ఏమార్చడం రేవంత్ నైజం**
**- కేసీఆర్ పాలనలో రైతేరాజు, కాంగ్రెస్ రైతుకు పట్టిన బూజు**
**- చర్చకొస్తే కాంగ్రెస్ సర్కారు బండారం బయట పడేది**
**- గల్లీలో గప్పాలు కొడుతుండు, డిల్లీలో కప్పాలు కడుతుండు**
**- ఇక్కడి లగచర్ల నుంచి అక్కడి బనకచర్ల వరకు రేవంత్ ది కుట్రకోణమే**
**- ఇదేనా రాహుల్ గాంధీ వద్ద రేవంత్ రెడ్డి చేసే ఉద్యోగం..?**
**- రేవంత్ రెడ్డి మోసాలను ప్రజా క్షేత్రంలో ఎండ గడతాం**
**- బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 09 :** తెలంగాణ రైతాంగా నికి ఎవరేం చేశారో తేల్చుకుందామని సవాల్ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటకు కట్టుబడకుండా ఢిల్లీకి పారిపోయిండ ని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

సోమాజీగూడా ప్రెస్ క్లబ్‌లో మీడియా, ప్రజల సాక్షిగా ముఖ్యమంత్రితో చర్చించడానికి ఆధారాలతో సహా వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

కేటీఆర్ కు భయపడి ముఖ్యమంత్రి ఢిల్లీకి పారిపోవడాన్ని చూసి తెలంగాణ ప్రజలు నవ్వుకుంటు న్నారని ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వ్యాఖ్యా నించారు. మాట మార్చడం, ప్రజలను ఏమార్చడం రేవంత్ నైజం అని ఆయన విమర్శించారు. పచ్చి బూతులు మాట్లాడుతూ

రచ్చ చేయడం తప్ప, ప్రజాస్వామ్యబద్ధంగా చర్చ చేయడం రేవంత్ కు తెలియదని ఆయన ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి అందుబాటులో లేకపోతే కనీసం ఉప ముఖ్యమంత్రి కానీ, వ్యవసాయ మంత్రి కానీ, ఇతర మంత్రులు కానీ చర్చకు రావాలని కేటీఆర్ కోరినా రాకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ డొల్లతనానికి నిదర్శనమని జీవన్ రెడ్డి మండిపడ్డారు. అన్నామిన్ను కానకుండా రంకెలు వేయడం, తొడలు గొట్టడం, పనికి మాలిన సవాళ్లు విసిరి పత్తాలే కుండా పారిపోవడం రేవంత్ కు వెన్నతో పెట్టిన విద్య అని ఆయన తెలిపారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతులు రాజులుగా వెలుగొందారని ఆయన గుర్తు చేస్తూ కాంగ్రెస్ రైతులకు పట్టిన బూజు అని నిప్పులు చెరిగారు.

కాంగ్రెస్ అవినీతికర, అవకాశ వాద,అరాచక, దగాకోరు పాలనలో రాష్ట్ర రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నా రని జీవన్ రెడ్డి ఆరోపించారు. నకిలీ విత్తనాలు, ఎరువుల కొరతతో రైతాంగం సతమతమవుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని ఆయన విమర్శించారు. ఆధార్‌కార్డు మీద ఇచ్చే ఒక్క యూరియా బస్తా కోసం రైతులు చెప్పులు క్యూలో పెట్టి పడిగాపులు కాస్తున్న దృశ్యాలు చూస్తుంటే సమైక్యాంధ్ర పాలకుల రోజులు మళ్ళీ రాజుకొని వచ్చాయనినిపిస్తోందని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నిజంగానే పాత దుర్దినాలను మళ్లీ తెచ్చిందని, కరెంటు కోతలు, జనరేటర్ మోతలు, ట్రాన్స్ ఫార్మర్ల పేలుళ్ల రోజులు మళ్లీ వచ్చాయని ఆయన అన్నారు. తెలంగాణ అన్నదాతల చేతికి సున్నం పెడుతూ గురువు చంద్రబాబు కోసం కృష్ణా, గోదావరి నీళ్లను ఏపీకి ధారాదత్తం చేస్తున్న రేవంత్ తెలంగాణ ద్రోహిగా మిగిలిపోతారని ఆయన పేర్కొన్నారు. ఇక్కడి లగచర్ల నుంచి అక్కడి బనకచర్ల వరకు రేవంత్ ది కుట్రకోణమేనని జీవన్ రెడ్డి మండిపడ్డారు. రైతాంగ సమస్యలపై చర్చకొస్తే కాంగ్రెస్ బండారం బయట పడేదని ఆయన చెప్పారు. సీఎం రేవంత్ గల్లీలో గప్పాలు కొడు తుండు, డిల్లీలో కప్పాలు కడుతుండు అని ఆయన ఎద్దేవా చేశారు. పదవిని కాపాడుకునేందుకు కాంగ్రెస్ పెద్దల చుట్టూ, కేసుల మాఫీకి బీజేపీ నేతల చుట్టూ తిరగడం రేవంత్ కు దినచర్యగా మారిందన్నారు.

ఇదేనా రాహుల్ గాంధీ వద్ద రేవంత్ రెడ్డి చేసే ఉద్యోగం? అని ఆయన ప్రశ్నించారు. కాలం చెల్లిన కాంగ్రెస్ కనుమరుగయ్యే రోజు దగ్గర్లోనే ఉందన్నారు.రేవంత్ రెడ్డి మోసాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఆటో డ్రైవర్ పై దాడి చేసి దోచిన ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 09 :** నిజామాబాద్ నగరంలోని ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 7న బర్సాత్ అమీర్ అనే రౌడిషీటర్ అనుచరులు షారుఖ్ అనే అటో డ్రైవర్ ను దారి కాచి పంచ్లతో,కత్తులతో దాడి చేసి దోచుకున్నారు.ఈ విషయంలో ఆటో డ్రైవర్ షారుఖ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపారు.ఆటో డ్రైవర్ పై దాడి చేసి పరారీలో ఉన్న మహరాష్ట్రలోని నాందేడ్ జిల్లా బిలాల్ నగర్ కు చెందిన మహ్మద్ షేక్ వసీం అలియాస్ కాలు దాదా, నగరంలోని నిజాం కాలనీకి చెందిన సయ్యద్ ముదస్సీర్ అలియాస్ మల్లా, సతీష్ నగర్ కు చెందిన షేక్ సుల్తాన్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ తెలిపారు.

# కల్తీ కల్లు మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**- బాధితులకు మెరుగైన చికిత్స అందించాలి**
**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 09 :** కల్తీ కల్లు తాగి నలుగురు మృతి చెందడం అత్యంత బాధాకరమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని హెచ్ఎంటీ కాలనీలో జరిగిన కల్తీ కల్లు ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కల్తీ కల్లు బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు. కల్తీ కల్లు ఘటనలు పునరావృతం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎక్సైజ్ శాఖ మంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. కల్తీ కల్లు పై చర్యల పేరుతో వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న గీత కార్మికులను వేధింపులకు గురి చేయొద్దని విజ్ఞప్తి చేశారు.

## కురుమనగర్ కాలనీలో 20న బోనాల పండుగ

**హైదరాబాద్ సిటీ బ్యూరో (మన వెలుగు) జులై 09 :**



శ్రీ బంగారు మైసమ్మ కురుమనగర్ కాలని వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనాల జాతర జులై 20న ఆదివారం నాడు జరుపుకునుటకు పెద్దలు బంగారు మైసమ్మ ఆలయ చైర్మన్ నోముల మైసయ్య, ఆంజనేయులు, యాదగిరి, నర్సయ్య, భద్రయ్య,రాములు, రమేశ్, సోమయ్య, మల్లేశ్, అయల్య, లక్ష్మీ నర్సింహా కాలనీ, ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మహేష్ గౌడ్,శ్రీధర్, మురళి, నర్సింహులు అందరు కలిసి నిర్ణయించడం జరిగింది. కాలనీ వాసులు అందరూ సంతోషంగా ప్రశాంత వాతావరణంలో బోనాల పండుగ జరుపుకోవాలని కోరారు.

# ఏప్రిల్ 17వ తేదీ నుండి 30 వరకు రెవెన్యూ సదస్సులు



**ములుగు ప్రతినిధి (మన వెలుగు) జులై 09 :** భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగముగా ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలం లో ఏప్రిల్ 17వ తేదీ నుండి 30 వరకు రెవెన్యూ సదస్సులు “9” రెవెన్యూ గ్రామాలలో నిర్వహించి రైతుల నుండి 4555 అర్జీలను స్వీకరించదమైనదని ఆర్డీఓ వెంకటేష్ బుదవారం ఒక ప్రకటన లో తెలిపారు.ఇట్టి దరఖాస్తులను 9 రెవెన్యూ బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి మరియు రికార్డుల పరిశీలన అనంతరం 1841 దరఖాస్తులను ఆమోదించడం జరిగినదని, అంగీకరించబడిన పిటిషన్లలో 1374 పిటిషన్లు సాదబైనామా పిటిషన్లు, ప్రస్తుతం ఈ సాదబైనామా అర్జీల ప్రక్రియ ప్రస్తుతం రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన పరిధిలో ఉందని, ఇవి కాక 513 %ూూ% దరఖాస్తులు మరియు 143 నూతన అసైన్మెంట్ దరఖాస్తుదారులను అర్హులుగా గుర్తించడం జరిగినదని,ఇట్టి విషయముల పై తదుపరి ప్రభుత్వ ఆదేశానుసారం చర్యలు తీసుకొనబడునని ఆయన తెలిపారు.ఇట్టి విషయంలో రైతుల అందరికి తెలియపరుచునది ఏమనగా, మీ యొక్క ఆమోదింపబడిన దరఖాస్తులు సాదబైనామా మినహా అన్ని భూ భారతి పోర్టల్ లో అప్డేట్ చేయబడినవని, రైతులు తమ తమ పిటిషన్ల స్థితిగతులను తెలుసుకోవాలంటే, ఈ సెల్ నెంబర్ 9985839187 కి ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 లోపు ఫోన్ చేయడం ద్వార లేదా నేరుగా వెంకటాపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సందేహాలు నివృతి చేసుకోవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.